# భగ్న ప్రేమికులు

రచన: శ్రీ కవుల ఆంజనేయశర్మ,
శ్రీ జి. ఎస్. కె. సాయిబాబా.

(గత సంచిక తరువాయి)

కొందరు జంటలుగా సముద్రపుటొడ్డున సరదాగా నడుస్తూ, కెరటాలు తమ పాదాలు తాకి ఫాంటులు' చీర కుచ్చెళ్ళు తడుపుతుంటె మీదకు పరుగెత్తుతూ ఒడ్డుకి చేరుతున్నారు.

ఆ ప్రదేశమంతా ఆనందానికి నిలయం. దాన్ని ఆశించే వస్తారు చాలామంది. కొందరు భగ్నజీవులుకూడా వస్తుంటారు. తైలసంస్కారంలేని జుట్టుతో, లోతుకుపోయిన కళ్ళతో, పీక్కుపోయిన మొహంతో, పెరిగిపోయిన గడ్డంతో దీనంగాచూస్తూ, వారికి జరిగిన సంఘటనలను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొంటూ, వారి ప్రేమ విఫలమైనందుకు బండలపైకూర్చొని కన్నీరు కారుస్తారు ఆకాశంలోకి చూస్తూ. వారిని చూస్తుంటే ఎవరో పిచ్చివారనుకుంటాం. ఆ భగ్నజీవుల్లో ఒకో డాక్టరో, లాయరో, మినిస్టరో అయేంత చదువుంటుంది. కాని ఏంలాభం? ప్రేమించవలసిన అమ్మాయిని పొందలేక, వారి ప్రేమను తిరస్కరించి ఇంకో వ్యక్తిని ప్రేమించిందనే బాధతోను, ఇరువురు వివాహం చేసుకోబోయేసమయానికి అమ్మాయికి ఏదో జబ్బుచేసి మరణించటంతో భరించలేని మనోవ్యాధితోను, హృదయం బద్దలై గుండె చీలిపోయి దుఃఖంతో ఆనాటిసంఘటనలు మరల జ్ఞప్తికి వస్తూవుంటే, కృంగి కృశించిపోతుంటారు.

చీకటిపడింది. బీచ్‌లో లైట్లు వెలిగాయి. ఇళ్ళకు వెళ్ళేవారు వెళ్ళిపోతున్నారు. అక్కడక్కడ కొందరు కూర్చొని గాలి పీల్చుకుంటున్నారు. జనం పల్చబడిపోయారు. జంటలు తగ్గిపోయాయి.

రాజా ఏదో ఆలోచనతో ఇసుకలో నడుస్తు, మధ్య మధ్య సిగరెట్టు పీలుస్తున్నాడు. అందంగాదువ్విన అతని కర్లింగుక్రాఫ్ గాలికి ఎగురుతూ వయ్యారంగా నాట్యం సాగిస్తోంది. సిగరెట్, పొగలు గ్రక్కుతోంది. నల్లని ఫాంటుపై తెల్లని టెర్లిన్ షర్టు, నడుముకి బిగించిన బంగారపురంగు బెల్టు, కాళ్ళకు బూటు_అతని కెంతో నిండుగా వుండి అందాన్నిస్తున్నాయి. అలా అతను కొంతదూరం సాగేసరికి టక్కున బూట్లు ఆగిపోయాయి. సిగరెట్ నోట్లోంచి క్రిందకు జారిపడింది. చెవులు ఎటో తిరిగాయి. మనిషి రెప్ప వాల్చకుండా చూస్తూ ప్రక్కకు తిరిగాడు అక్కడొక ఇరవైయేళ్ళ ఇద్దరు యువతులు. ఒకామె శశాంకునివైపు చూస్తూ పరవశించి గానం ఆలాపిస్తుంది. రెండవఆమె ప్రక్కనికూర్చొని వింటోంది. రాజా ఆమె పాటకు భంగం కలుగకుండా కొద్దిదూరంలో నిలుచుని ఆలకించసాగాడు.

పాటయిపోగానే దానికి పరవశించి పరధ్యాన్నంలో వున్న రాజా త్రుళ్ళిపడి ఈలోకంలో పడ్డాడు. తనని ఎవరో అగాథంలోకి త్రోసినట్లనిపించిందతనికి. మెల్లగా వారిని సమీపించి, 'చాలా బాగా పాడారండీ!' అని అభినందించాడు. పాట పాడినయువతి మసక చీకట్లో వున్నదేమో, త్రుళ్ళిపడి రాజానుచూసి కంగారు పడింది. రెండవ ఆమె గభాలున పైకిచూసి, 'ఎవరు?...రాజా!' అంది.

'ఓ నువ్వా, రాణీ' అన్నాడు రాజా.

'అవును రాజా! రా! అంది' రాణి.

ఎవరో అపరిచితవ్యక్తి తనను అభినందించినందుకు పాటపాడిన యువతి సిగ్గుపడిపోయింది. తన పరవశత్వానికి తనను తాను తిట్టుకుంది. అతను అన్నమాటకు ఏదో సమాధానం ఇవ్వాలిగా? నోరు తెరవటానికే సిగ్గువేస్తుంది. ఎలా? ఒక్కనిముషం ఆలోచించి నోరు పెకల్చుకొని 'థాంక్స్!' అంది.

రాజా వచ్చికూర్చున్నాడు. ఏం మాట్లాడాలో అతనికర్థం కాలేదు. అప్రయత్నంగా ఆమె పాటనుమాత్రం పొగిడాడు. తరువాత మనిషి కంగారుపడ్డాడు ఆమె ఏమనుకుంటుందోనని. ఇంతలో రాణి ధైర్యంచేసి 'అన్నట్టు చెప్పటం మరచాను. ఈమె నా స్నేహితురాలు నాగమణి. చాలా చక్కగా పాడుతుంది' అని రాజాకు పరిచయం చేసింది.

'ఓహో! అలాగా! అయితే మరోసారి ఆపాట పాడించు రాణి' అన్నాడు రాజా.

రాణి ప్రోద్బలంతో నాగమణి పాడటానికి సిద్ధపడింది.

పాడుతూపాడుతూ అప్రయత్నంగా ఆమె తలెత్తిం

డి. రాజా తనని తదేకదృష్టితో చూస్తుండటంతో ఆమె కనురెప్పలు క్రిందకు వాల్చింది బరువుగా.

రాజా కళ్లు జిగేలుమన్నాయి. ఇంత అందమైనయువతిని తనెప్పుడు చూడలేదు. ఇన్నిరోజులు ఇక్కడ ఉన్నాడే కాని ఆమెలాంటి అందమైన యువతి అతనికి కనబడలేదు.

'అభ్యంతరం లేకపోతే మరోమారు' ప్రశ్నించాడు రాజా.

'నీకంత నచ్చిందా ఆపాట?' రాణి ప్రశ్నించింది.

'అవును రాణీ. నీకు తెలుసుగా సంగీతమంటే చెవి కోసుకుంటానని' అన్నాడు.

'భలే వాడవే!' అంటూ అతనిమాటకు గలగలా నవ్వేసింది రాణి. మణికూడా నవ్వింది. ఆ మసకచీకట్లో ముత్యాల్లాంటి ఆమె పండ్లవరుస మిలమిల మెరిసింది. ఆమెబుగ్గలు సొట్టపడి ఆమె అందాన్ని యినుమడింప చేసాయి.

'అరే, చీకటి పడిపోయింది పోదామా?' కంగారుగా అంది రాణితో మణి.

'కంగారుపడకండి. మీపనిలో మీరుంటే తనపనిలో తనుంది కాలచక్రం' అన్నాడు రాజా.

'ఇంటికెళ్లిపోవాలి' అంది ఆమె.

'వెళ్లిపోదురుగాని ఆపాట మరోమారు పాడండి!'

'ఏం బాగుందని?' ప్రశ్నించింది ఆమె.

'మీకు ఎన్నోపాటలు వచ్చుటచేత, ఇది బాగుండక పోవచ్చు. కాని నాకు నచ్చింది. పాడరూ? ప్లీజ్!' అని బ్రతిమాలాడు రాజా.

అపరిచితవ్యక్తిముందు తిరిగి అదేపాట పాడటానికి ఆమెకు సిగ్గేసింది. ఇంతకీ అతనెవరో, ఎందుకు తనని అన్నిసార్లు పాడమంటున్నారో అను సందేహం కలిగింది ఆమెకు.

రాజా అది గ్రహించాడు. 'నన్ను అనుమానించకండి. మీకేం భయంలేదు. నాగురించి రాణి అన్ని వివరాలు మీకు పూర్తిగా చెపుతుంది. ప్లీజ్! ఒక్కసారి' - అన్నాడు రాజా.

ఇంక అతనిచేత బ్రతిమాలించుకోవటం బాగులేదని తోచింది మణికి. కమ్మని కంఠంయెత్తి ఆలపించ సాగింది.

రాజా ఇసుకలో కూర్చుని పాట ఆలకిస్తూ, ఆమెను చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు. నల్లగ నిగనిగలాడే ఆమె కురులమధ్యగల తెల్లని మల్లెపువ్వులు అటు యిటు గాలికి కదులుతున్నాయి. ఆకర్షణీయమైన ఆమె పాల భాగం, ధనస్సులాంటి కనుబొమ్మలు, గుండ్రనిబొట్టు. విశాలమైన కళ్ళు, అందమైన ముక్కు, చక్కటిగెడ్డం, ఆపిల్సులాంటి నునుబుగ్గలు సొట్టలుదేరి మురిపిస్తున్నాయి. ఎర్రని పెదవులు, పెదాలప్రక్క నల్లని బ్యూటీస్పాట్, చెవులకు రింగులు ఆమె అందాన్ని తీర్చిదిద్దాయి. శంఖం లాంటి కంఠం, మెళ్ళో నెక్లస్ తళతళ లాడుతోంది, ఎర్రని జాకట్ శరీరానికి అతుక్కొనుంది. తెల్లని చీరపై గల పువ్వులు ఎంతో అందంగా ఉన్నాయి. తెల్లని శరీరచ్ఛాయ, కుడిచేతికి గాజులు, ఎడమచేతికి రిస్టువాచి, వ్రేలికి ఉంగరం, సన్నని చేతివ్రేళ్ళు. రంగుతో మెరుస్తున్న గోళ్లు, చేతిలో నల్లని హేండుబ్యాగ్, కాళ్ళకు స్లిప్పర్సు. ఆమె కళ్ళల్లోగల ఆకర్షణశక్తి రాజాని మైమరపించింది. ఆమె నల్లని కనుపాపలు మిలమిల మెరుస్తున్నాయి. ఆమెపెదాలు కదులుతున్నాయి. గొంతుక పాట ఆలపిస్తుంది. రాజా ఆమె కనుపాపల్లోకి రెప్ప వాల్చకుండా చూస్తున్నాడు.

పాట పూర్తిచేసి రాజాను చూసింది. అతను తన కళ్ళల్లోకే చూస్తుండటంచూసి ఆమె సిగ్గుపడి కనురెప్పలు క్రిందికి వాల్చింది.

పాట పూర్తయింది. రాణి చరుపుతో రాజా వులిక్కిపడి తేరుకొన్నాడు.

'ఏమిటీ ఆలోచన? లేవండి ఇక పోదాం' అంది రాణి.

ముగ్గురూ బయలుదేరారు. కొంతదూరం నడిచాక, 'చూడండి! మణిగారు మీరు నాకు పాటపాడి ఆనందం కలిగించారు. మీకు నేను ఆనందం ఎలా కలిగించటమా అని ఆలోచిస్తున్నాను' అన్నాడు రాజా.

'దానికేంలెండి! మీరు కోరారు. నేను పాడాను. అంతే' ముక్తసరిగా జవాబిచ్చింది మణి.

'ఆఁ! అన్నట్టు అడగడం మరిచా-మీరేమైనా చదువుకున్నారా?' ప్రశ్నించాడు రాజా.

'పి. యు. సి.' అంది.

'ఎక్కడ?'

'ఇక్కడే...ఎ. వి. యన్. కాలేజీలో.'

'అరె! చిత్రంగా వుందే! నేను కాలేజిలోనే మొన్న చేరాను.'

'అలాగా! అయితే మీదేవూరు?' కుతూహలంగా ప్రశ్నించింది మణి.

'కాకినాడ.'

'హాస్టల్లో వుంటున్నారా?'

'అవును... చూడండి! మిమ్మల్నో మాటంటాను కోపం రాదుగదా!' అన్నాడు రాజా.

'అమాత్రందానికేనా? ఏమిటో చెప్పడి' అంది మణి.

'మీకు సంగీతం వచ్చు. చదువుంది. వాటిని మించిన అందం వుంది. ఏమంటారు?' అన్నాడు.

ఒకవ్యక్తి తన అందాన్ని పొగిడేసరికి బిడియపడింది. 'ఆ! చదువు సంగీతాలకేముందిలెండి! నేర్చుకుంటే అవే వస్తాయి' అంది.

'అందుకుతగిన కుతూహలం, పట్టుదల వుండొద్దూ?' అన్నాడు.

'నిజమే లెండి!'

'జాగ్రత్తగా నడవండి. మాటల్లోపడ్డారు యిద్దరూ. ఆక్సిడెంట్ జరుగగలదు' రాణి అంది.

'నీకా భయం అక్కరలేదు' అంటూ ముందుకు నడుస్తున్నాడు రాజా.

'అవేమిటండోయ్! తూలుతున్నారు' అంది మణి.

'నానడకే అంత లెండి! ఇంతకీ మీ ఇల్లెక్కడ?' అని ప్రశ్నించాడు రాజా.

'లీలామహల్ ప్రక్కస్ట్రీటులో గ్రీన్ కలర్ బిల్డింగు!' అంది.

'మీ నామధేయం' వెనుదిరిగి అడిగాలు ఆమె ఏమనుకుంటుందోనన్న సంశయం వీడి.

'ఇందాక తెల్సుకున్నారుగా' అంది.

'మీనోటితో విందామని.'

'నాగమణి.'

'వండ్రఫుల్! మణిలా ప్రకాశిస్తున్నారు.'

'మరి మీ...' అంది.

'రాజా!' ప్రక్కకు నడుస్తూ అన్నాడు.

'మార్వలెస్! పేరుకుతగ్గ ఠీవి, హుందాతనం వుంది మీలో'_అని, 'అదిగో ఆ కనబడే బిల్డింగే మాది' అంది.

రాజా గేటుకి ప్రక్కనున్న బోర్డుచూసి 'మీ ఫాదరు లాయరా?, అన్నాడు.

'అవును. రండి చూద్దురుగాని' అని ఆహ్వానించింది.

'క్షమించండి; మరోసారి వస్తా! మీపరిచయం మరిచిపోలేను' అన్నాడు,

'దానికేం లెండి' అంది.

'అదొకటే కాదు' అన్నాడు.

ఒకనిముషం ఆలోచించి, అర్థంకాక 'మరేమిటో తెలుపుతారా?' అంది.

'అదే, ఇంతలోనే మరిచారా? మీపాట!' అన్నాడు.

'ఓహో! అదా' అంది.

'వస్తానండీ, గుడ్ నైట్!' అన్నాడు రాజా.

'అకే, అదేమిటండీ అంతఘోరం?' అంది ఆశ్చర్యం నటిస్తూ.

'వాట్?' అన్నాడు అర్థంకాక.

'వస్తానండీ అనిచెప్పి వెళ్ళిపోతున్నారే, ఇంతకంటె ఘోరం మరొకటుందా?' అంది.

'భలేవారే, ఏమిటోనని హడలిపోయాను. వస్తానండీ అంటే మరలవస్తాను అని అర్థం. గుడ్ నైట్!' అన్నాడు రెండడుగులు ముందుకు వేస్తూ రాజా.

'గుడ్ నైట్!' అంది ఇంట్లోకి వెళ్ళబోతూ మణి.

రాజా రాణికికూడా గుడ్ నైట్ చెప్పి, హాస్టల్ చేరుకొని, భోజనంచేసి, నాగమణి అందాన్ని తలుచుకుంటూ నిదురించాడు.

రాణి, నాగమణి కొద్దిసేపు విషయాలు ముచ్చటించుకొని వెళ్ళిపోయారు.

ఆరాత్రి నాగమణి రాజా అందాన్ని, గుణాల్ని, మాటలను, నిండువిగ్రహాన్ని తలచుకొంటూ కళ్ళు మూసుకొని పడుకొంది.

అలా యిద్దరికి పరిచయం అయింది, ప్రతి ఆదివారం సినిమాకో, బీచ్ కో, క్లబ్బుకో వెళ్లేవారు. ఆ పరిచయం క్రమంగా అభివృద్ధి అయింది. తనింటికి ఒకరోజున వచ్చిన రాజాని_ 'ఎవరు కావాలి నాయనా?' అడిగారు ప్రకాశరావుగారు.

'నాగమణి అండీ'_అన్నాడు రాజా.

అతని ఠీవి, హుందాతనం, డ్రెస్ నిచూసి జమీందారు బిడ్డడై వుంటాడని వూహించుకున్నారు.

'ఎందుకు బాబూ?'_అన్నారు ప్రకాశరావుగారు.

తనతండ్రి ఎవరితోనో మాట్లాడటం, మేడపైనవున్న నాగమణికి వినిపించింది. మేడమెట్లు దిగుతూ_

'హల్లో రాజా! ఎప్పుడు రావటం?' అంది.

'ఇప్పుడే! ఇంకా తయారవలేదా?' అన్నాడు రాజా.

'ఎంతసేపు, ఓన్లీ ఫైవ్ మినిట్సు!' అంటూ, 'మిస్టర్ రాజా! ఈయన మానాన్న! నేనంటే ప్రాణం పెడతారు'_అంది.

(తరువాయి 26వ పేజీలో)

'సురేష్, అమ్మా నన్ను విడచి పరలోకానికి వెళ్ళిపోయేవా? నీవు బ్రతికినన్నాళ్ళు కష్టాలే అనుభవించేవు.

అమ్మా, నీవు నాకు అమ్మవని ఇన్నాళ్ళవరకు తెలియదు. ఇప్పుడే తెలిసిందమ్మా. కానీ ఏంలాభం. నేను నిజం తెలిసికొనేలోపలే నీవు ఏదో తెలియని దూర తీరాలకు వెళ్లిపోయేవు. అయ్యో! నేనెంత పాపాత్ముడనమ్మా. నీ చల్లని ప్రేమను పొందలేకపోయేను. అయినా నువ్వు యిలాంటి కసాయివాళ్ళకు నన్ను ఎందుకిచ్చేవమ్మా. వాళ్లు తమ స్వార్థం చూసుకున్నారు. నీవు నన్ను విడువలేక, విడువలేక నాసుఖంకోసం వాళ్ళకు నన్ను ఇచ్చేశావు. ఆ విశ్వాసమైనా లేకుండా వారు నీవు ముష్టి ఎత్తుకుంటూవుంటే ముష్టయినా వెయ్యకుండా కసిరికొట్టేశేవారే. వారే హృదయంగలవారైతే పనిమనిషిగానైనా నిన్ను వుంచుకొందురు. వారికి హృదయం లేదమ్మా. నీవు రోజూ నన్ను చూచుటకొరకే మాయింటికి ఆవేళలో ముష్టికి వచ్చేదానవని ఇప్పుడే తెల్సుకున్నాను. అమ్మా మాతృప్రేమ మించినది యీ ప్రపంచంలో ఏదీ లేదు. దానికి వెలకట్టలేము. తల్లిలోని ఆత్మీయత, మమకారము ఏ త్యాగానికైనా దారితీస్తుంది. అమ్మా అని నిన్ను పిల్చుకునేయోగ్యత నాకు లేదు అంటూ దుఃఖించసాగేడు.

'బాబూ! నన్ను క్షమించుబాబు. ఆవిడ నీకు అమ్మయని తెలిస్తే నీవెక్కడ నాకు దూరమౌతావోనని నాలోనిమమత, అనురాగం నన్ను చెప్పకుండా బంధించివేసినై. నీవులేనిదే నేను బ్రతకలేను బాబు. ఇంతే ఇంతకన్నా ఆమెపై నాకేదురుద్దేశము లేదుబాబూ, నన్ను నమ్ము.'

'అవును బాబూ! అమ్మ చెప్పినదే నిజం బాబు.'

'ఆవిడ నాకు అమ్మయని తెలిసినంతమాత్రాన నీకు నేను దూరమైపోతానా అమ్మా. కన్నది ఆవిడ. పెంచినది నువ్వు. ఇద్దరిని సమానంగా చూసుకొందునే. ఎందుకిలా మమ్మల్ని విడదీసేవు.'

లక్ష్మికి దుఃఖము ఉబికిరాగా మరేమీ సమాధానము చెప్పలేకపోయింది.

అమ్మా నేను డాక్టర్నయివుండికూడ నిన్ను దక్కించుకోలేకపోయేను. నన్ను కన్నందుకు నీ ఋణం తీర్చుకోలేక పోయేనమ్మా. నిన్ను దక్కించుకోలేని నా డాక్టరు వృత్తి నాకెందుకమ్మా. రిజైన్ ఇచ్చేస్తాను. మరి ఆవృత్తి చేయను అంటూ పిచ్చిగా వాగసాగేడు.

'బాబూ! నీవు రాజీనామా ఇచ్చినంతమాత్రాన మీ అమ్మ ఆత్మ శాంతిస్తుందనుకున్నావా? నీకు మానవులకు సేవచేసి వారిచేత మన్ననలను పొందినప్పుడే మీఅమ్మ ఆత్మకు శాంతి. కనుక నీవు మీఅమ్మ పేరున ఒక డిస్పెన్సరి తెరచి ఉచితంగా అందరికి సేవచేయి. ఆసేవచేయుటలో ఆనందము, పరమార్థము ఉన్నాయి బాబూ' అని నచ్చచెప్పేడు రాజశేఖరం.

సురేష్ తల్లి దహనక్రియలు తానే స్వయంగా జరిపించి, ఆమరునాడే 'శాంతా డిస్పెన్సరి' అను పేరుతో ఒక ఆస్పిటల్‌ను ఓపెన్ చేసేడు.

(9వ పేజీ తరువాయి)

'నమస్కారమండీ!' అన్నాడు రాజా వినయంగా చేతులు జోడిస్తూ.

'చూడండి నాన్నా! ఆనాడు మీతో చెప్పానుగా ఇతన్నిగురించి. అతతే ఇతను. పేరు 'రాజా' అంది మణి.

'అలాగా! రానాయనా! ఇలావచ్చికూర్చో' అన్నారు ప్రకాశరావుగారు.

రాజా విజయసంపద ఆయన్నెక్కువ ఆకర్షించింది ఆనాటినుండి రాజా, నాగమణిలను చూస్తుంటే ప్రకాశరావుగారికి మనస్సులో ఒక కోరిక వుదయించింది. దాని ప్రకారం నడుచుకుందామని నిర్ణయించుకున్నారు. ఒక రోజు నాగమణి గదిలో ఏదో వెదుకుతూ ఒక పుస్తకం తెరిచారు, అందులో రాజా ఫొటో ఒకటి చిరునవ్వులు చిందిస్తూ కన్పించింది. ఇంకేం? వెదుకబోయిన తీగె కాళ్ళకే చుట్టుకుందన్నట్లు, ఫర్వాలేదు. నిశ్చింతగా నిద్రపోవచ్చుననుకొని, యధాప్రకారం ఫొటో అందులో వుంచేశారు. —(సశేషం)

(24వ పేజీ తరువాయి)

అనుభవించని సంతోషం ఆనాడు అనుభవిస్తున్నాడు. శరీరంలోని కోల్పోయినశక్తిని యొక్కసారిగా పొందినట్లు భావించేడు. జయాన్ని సూచిస్తూ ఎక్కడో జయగంటలు మ్రోగుతున్నాయి. అమితానందంతోయున్న తన కళ్లు యొక్కసారిగా చమల్చేయి.

'రాధ ..చంద్రం చేతులు కలిపేడు. భగవంతుని ధ్యానిస్తూ అత్తవేపు చూసేడు, అత్తకళ్ళనుండి నీళ్ళు కారేయి.

ఆనీళ్ళకి చిహ్నం ఏమిటి? అదే ఆనందబాష్పాలని తలంచేడు. వేను రవివేపుచూసి చిన్న చిరునవ్వు నవ్వాడు. తిరిగి దంపతులవైపుచూసి మనసారా దీవించేడు. అమితోత్సాహంతో యూగిసలాడుతున్న హృదయంలో

Edited and Published by A. N. Ragavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-1